# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

గురువారం | 5 జూన్ 2025 | పేజీలు 8








# 227 ప్రభుత్వ భూమిలో..!

# నిరంతర రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ

## ముందు పెండింగ్‌లో పెడతారు..! ఆతర్వాత కోర్టు ఆర్డర్‌లతో రిజిస్ట్రేషన్..

బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమి 353.35 ఎకరాలు 22ఎ ప్రకారం నిషేధిత జాబితాలో ఉంచినప్పటికీ..! కబ్జాదారులు బహిరంగ రిజిస్ట్రేషన్‌లకు పాల్పడటం గమనార్హం.. 2001లో రెవెన్యూ ఎన్‌వోసికి వెళ్ళిన, సాయినాథ్ సొసైటీ అభ్యర్థన మేరకు..!అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతిపాదనలను పంపించగా..! సంబంధిత 227లోని 353.35 ఎకరాలు ప్రభుత్వ భూమిగా నిర్ధారిస్తూ సీసీఎల్‌ఏ కమిషనర్ తిరస్కరించింది.. 2001 లోనే వెంటనే సాయినాథ్ సొసైటీ హైకోర్టును ఆశ్రయించారు.. దీంతో పాటు, సంబంధిత 227 మొత్తం ప్రభుత్వ భూమిగా ఆధారాలతో బహుదూర్‌పల్లి మాజీ సర్పంచ్ శివునూరి సుజాత అదే కేసులో “ఇంప్లీడ్” అయ్యారు.. 2004 లో అదే సమస్యను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ పరిష్కరించాలని, హైకోర్టు ఉత్తర్వులు జారీచేసింది.. దీంతో సుధీర్ఘ విచారణ అనంతరం..! 2009 సెప్టెంబర్ 9న రంగారెడ్డి జిల్లా అప్పటి జాయింట్ కలెక్టర్ జగన్మోహన్ ఐఏఎస్ నివేదికలో బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 మొత్తం 353.35 ఎకరాలు ప్రభుత్వ భూమిగా నిర్ధారించారు.. 2004 నాటి హైకోర్టు ఆదేశాలను అనుసరించకుండా, నాటి కలెక్టర్ ఏకపక్ష నిర్ణయంతో..! మాజీ సర్పంచ్ సుజాత వాదనను మాత్రమే, కలెక్టర్ పరిగణలోకి తీసుకున్నారని..! 2004 హైకోర్టు ఉత్తర్వులను మరోసారి పునర్ పరిశీలన చేయాలని సొసైటీ అభ్యంతరం మేరకు.. హైకోర్టు మేడ్చల్ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది.. ప్రస్తుతం విచారణ జరుగుతున్న తరుణంలో..! రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ యధావిధిగా కొనసాగటం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూన్ 4:

-2లో




- బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిలో కొనసాగుతున్న కబ్జాదారుల హవా..
- హైకోర్టు పరిధిలో ఉండగానే..! 2024 జనవరి 8న రిజిస్ట్రేషన్‌లు ప్రారంభం..
- పెన్ పవర్ దినపత్రికలో రిజిస్ట్రేషన్‌లపై వరుస కథనాలు..
- నిషేధిత జాబితాలో ఉన్న 227 ప్రభుత్వ భూమిలో రిజిస్ట్రేషన్‌లు నిలిపివేయాలని..
- జిల్లా కలెక్టర్ ఆదేశాలతో 2024 జూన్ 28న దుండిగల్ తహశీల్దార్ ఎస్ఆర్‌వోకి లేఖ..
- 2004 నాటి హైకోర్టు ఆదేశాలు అనుసరించ లేదని పునర్ పరిశీలనకై కలెక్టర్‌కి ఆదేశం..
- “ఎవడిగోల వాడిది” అన్న చందంగా యధావిధిగా రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ..
- 2024 జూన్ 28 నాటి తహశీల్దార్ లేఖను.. మేడ్చల్ ఎస్ఆర్‌వో బేఖాతర్..
- 2025 ఏప్రిల్ 16 వరకు రిజిస్ట్రేషన్‌లు చేసినట్లు ఈసీలతో స్పష్టమవుతుంది..

# రైతుల సమస్య పరిష్కారంలో..!

# అలసత్వం తగదు..!

## మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో భూ భారతి సమస్యలపై గ్రామ రెవెన్యూ సదస్సులు..చ
- రైతుల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్ ఆదేశాలు..
- బుధవారం మేడ్చల్ మడలంలోని సోమారం గ్రామంలో గ్రామ రెవెన్యూ సదస్సు..
- భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహణను పరిశీలించిన అదనపు కలెక్టర్..
- రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులు వెంటనే ఆన్‌లైన్‌లో నమోదుకు ఆదేశం..
- అర్జీదారులతో అధికారులు సౌమ్యంగా వ్యవహరించాలని సూచించారు..
- ప్రభుత్వ భూములు ఆక్రమణకి గురైనట్లు, రెవెన్యూ దృష్టికి వస్తే చర్యలు చేపట్టాలి..
- ప్రభుత్వ భూముల పరిరక్షణకు రెవెన్యూ ప్రత్యేక దృష్టిసారించాలని స్పష్టం చేశారు..

-3లో




# మాలలకు మంచి పోస్టులు ఇయ్యాలంటే బయపడుతుండ్రు

- మాల, మాదిగల మధ్య గొడవలు పెట్టాలని చూస్తుండ్రు
- ఇప్పటివరకు 100 అంబేద్కర్ విగ్రహాలకు సాయం చేశా
- ఎక్కడ విగ్రహం పెట్టాలన్న రూ. 50 వేలు ఇస్త
- కుట్రతోనే ఎస్సీ వర్గకరణ రిజర్వేషన్లు
- చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

-3 లో



# 227 ప్రభుత్వ భూమిలో..! నిరంతర రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ..









GOVERNMENT OF TELANGANA
REVENUE DEPARTMENT

From
Sri. S.A. Matheen,
Tahsildar,
Gandimaisamma-Dundigal Mandal,
Medchal-Malkajgiri District.

To
District Registrar,
Medchal-Malkajgiri District.

Lr.No. B/688/2024, Dated28-06-2024.

Sir,

Sub :- LANDS - Medchal-Malkajgiri District – Malkajgiri Division Gandimaisamma-Dundigal Mandal - Bahadurpally Village – Sy.No. 227 – Requested to place in SRO-POB – Reg.

Ref:- 1. Writ Petition's filed before Hon'ble High Court.
2. Instruction of the AC(Revenue), Medchal-Malkajgiri District, Dated:21.06.2024.
3. This office Lr.No. Even, Dated:21.06.2024. (addressed to the Joint Sub Registrar-I, R.O Medchal, Medchal-Malkajgiri District.
4. The Joint Sub Registrar-1, Medchal-RO(OB), Medchal-Malkajgiri District, Lr.No. /2024, Dated:24.06.2024.

*****

I invite kind attention to the subject cited above, it is submitted that, as per revenue records i.e., Sethwar of Bahadurpally Village, the land bearing Sy.No. 227 adm: Ac 353-35 gts , no classification was recorded. And as per pahani 1951-52 of Bahadurpally Village, the land bearing Sy. No. 227/1 to 12 extent Ac 200-00 is recorded as "Poramboke" and the name of Namburi Krishna Murthy is recorded in Col. No. 13 and Sy. No. 227/2 Ac 153-35 gts is recorded as "Poramboke" and the names of Muraharilal & others recorded in Col No. 13. And as per sesala pahani for the year 1955-58, the land bearing Sy No. 227/1 Ac 200-00 is recorded as "Khulla Polam Patta Padamati Banjara and stand patta in the name of Namburi Krishna Murthy. And Pahanies for the below shown years the Sy.No 227of Bahadurpally Village, Gandimaisamma Dundigal Mandal is recorded as shown below:

| Pahani for the year | Sy.No. | Total Extent Ac – Gts | Classification | Name in the Pattedar column | Name in the occupant column | Remarks |
|---|---|---|---|---|---|---|
| 1951-52 | 227/1<br>227/2<br>227/3<br>227/4<br>227/5<br>227/6<br>227/7<br>227/8<br>227/9<br>227/10<br>227/11 | 17-29<br>7-35<br>17-15<br>15-01<br>24-29<br>15-35<br>18-00<br>19-01<br>15-11<br>16-00<br>16-24 | | Namburi Krishna Murthy ( recorded in Col.13) | | |
| Sethwar | 227 | 353-35 | | | | |
| 1955-58 (Sessala) | 227/1 | 200 | "Khulla Polam Patta Padamati Banjara | Namburi Krishna Murthy | | |

2024 జూన్ 28న మేడ్చల్ ఎస్ఆర్వోకు, దుండిగల్ ఎమ్మార్వో ఇచ్చిన లేఖ..



Registration & Stamps Department
Government of Telangana

STATEMENT OF ENCUMBRANCE ON PROPERTY

ApplicationNumber: 269839 StatementNumber: 196090882

Having searched for a statement giving particulars of registered acts and encumbrances if any, in respect of the under mentioned property
Village: BAHADURPALLE, Survey Number: 227,227/1,227/2,227/3,

Search has been made in Book 1 and in the indexes relating to 42 years from 01-01-1983 to 31-05-2025 for acts and encumbrances affecting the said property, and that on such search the following acts and encumbrances appear.

| Sl. No. | Description of the Property | Registration Date Execution Date Presentation Date | Nature of Deed Market Value Consideration Value | Name of Parties Executant (EX) & Claimants (CL) | Vol/Pg No. CD No. Doct No/Year [Schedule No.] SRO |
|---|---|---|---|---|---|
| 1/249 | VILL /COL: BAHADURPALLE/BAHADURPALLY VILLAGE , BAHADURPALLY X ROAD, M W-B: 0-0 SURVEY: 227/1 PLOT: 108EXTENT: 1.79SQYds BUILT: 16.14SQ FT Boundaries [N]: PARTOF THE BUILDING [S] PLOT NO.107 [E]: 30'-0" WIDE ROAD [W]: PARTOF THE BUILDING<br>Link Doct 3976/1982Book1 of SRO 1504 | (R) 16-04-2025 (E) 05-02-2025 (P) 03-04-2025 | 0202 Mortgage without Possession Mkt.Value:Rs. 30284 Cons.Value:Rs. 18000 | 1.(MR)YELLINEDI TULASESWARARAO 2.(ME)THE COMMISSIONER DUNDIGAL MUNCIPALITY | 0/0 4697/2025 [01] of SRO MEDCHAL (R.O)(1504) |
| 2/249 | VILL /COL: BAHADURPALLE/BAHADURPALLY X ROAD W-B: 0-4 SURVEY: 227/2 HOUSE: 4-95/4/R244APARTMENT: PRANEETH PRANAV FLORAFLAT: 416EXTENT: 55.96SQYds BUILT: 1352SQFT Boundaries [N]: OPENTO SKY [S] OPENTO SKY [E]: OPENTO SKY [W]: CORRIDOR<br>Link Doct 16528/2023Book1 of SRO 1504 | (R) 10-04-2025 (E) 10-04-2025 (P) 10-04-2025 | 0101 Sale Deed Mkt.Value:Rs. 2974400 Cons.Value:Rs. 5100000 | 1.(CL)GATTU SRINIVAS 2.(EX)JASTHY YASWANTH VENKATA SIVARAMA KRISHNA 3.(EX)KOSARAJU BHARATHI 4.(CL)ELIGATE SUNITA | 0/0 4505/2025 [1] of SRO MEDCHAL (R.O)(1504) |
| 3/249 | VILL /COL: BAHADURPALLE/BAHADURPALLY VILLAGE , BAHADURPALLY X ROAD, M W-B: 0-0 SURVEY: 227/2 APARTMENT: PRANEETHPRANAV FLORA TOWER-4 FLAT: G-01 EXTENT: 47.72SQYds BUILT : 1153SQFT Boundaries[N]: OPENTO SKY [S] OPENTO SKY [E]: CORRIDOR[W]: OPENTO SKY<br>Link Doct 15470/2022Book1 of SRO 1504<br>Link Doct 5257/2016Book1 of SRO 1508<br>Link Doct 4228/2020Book1 of SRO 1504<br>Link Doct 8557/2023Book1 of SRO 1504<br>Link Doct 8971/2018Book1 of SRO 1504<br>Link Doct 754/2021 Book1 of SRO 1504 | (R) 03-04-2025 (E) 03-04-2025 (P) 03-04-2025 | 0101 Sale Deed Mkt.Value:Rs. 2536600 Cons.Value:Rs. 2882500 | 1.(EX)NADIPELLI LAKSHMI 2.(EX)M/S.VENKATA PRANEETHDEVELOPERSPVT LTD REPBY:-S.DINESH REDDY (DAGPA HOLDER/DIRECTOR) REPRESENTEDBY CHERUKULA NIKHIL YADAV (SPA HOLDER) 3.(CL)CHUKKA VIJAYA KUMAR REPRESENTEDBY CHERUKULA NIKHIL YADAV (REP) 4.(CL)CHUKKA LAKSHMI PRASANNA REPRESENTEDBY CH NIKHIL YADAV (REP) | 0/0 4138/2025 [1] of SRO MEDCHAL (R.O)(1504) |
| 4/249 | VILL /COL: BAHADURPALLE/BAHADURPALLY VILLAGE , BAHADURPALLY X ROAD, M W-B: 0-0 SURVEY: 227/2 APARTMENT: PRANEETHPRANAV FLORA TOWER-2 FLAT: G-04 EXTENT: 47.72SQYds BUILT : 1153SQFT Boundaries[N]: OPENTO SKY [S] OPENTO SKY [E]: OPENTO SKY [W]: CORRIDOR<br>Link Doct 15470/2022Book1 of SRO 1504<br>Link Doct 8971/2018Book1 of SRO 1504<br>Link Doct 754/2021 Book1 of SRO 1504<br>Link Doct 5257/2016Book1 of SRO 1508 | (R) 26-03-2025 (E) 26-03-2025 (P) 26-03-2025 | 0101 Sale Deed Mkt.Value:Rs. 2536600 Cons.Value:Rs. 2882500 | 1.(EX)NADIPELLI LAKSHMI 2.(EX)M/S.VENKATA PRANEETHDEVELOPERSPVT LTD REPBY:-S.DINESH REDDY (DAGPA HOLDER/DIRECTOR) REPRESENTEDBY CHERUKULA NIKHIL YADAV (SPA HOLDER) 3.(CL)KORRAPATI LAKSHMI PRASANNA REPRESENTEDBY CHERUKULA NIKHIL YADAV (REP) | 0/0 3771/2025 [1] of SRO MEDCHAL (R.O)(1504) |
| 5/249 | VILL /COL: BAHADURPALLE/BAHADURPALLY VILLAGE , BAHADURPALLY X ROAD, M W-B: 0-0 SURVEY: 227/2 APARTMENT: PRANEETHPRANAV FLORA TOWER-3 FLAT: G-10 EXTENT: 62.08SQYds BUILT : 1500SQFT Boundaries[N]: CORRIDOR[S] OPENTO SKY [E]: OPENTO SKY [W]: OPEN | (R) 26-03-2025 (E) 26-03-2025 | 0101 Sale Deed Mkt.Value:Rs. | 1.(EX)NADIPELLI LAKSHMI 2.(EX)M/S.VENKATA PRANEETHDEVELOPERSPVT LTD REPBY:-S.DINESH REDDY (DAGPA HOLDER/DIRECTOR) REPRESENTEDBY CHERUKULA NIKHIL YADAV (SPA HOLDER) 3.(CL)CHAIKAM | 0/0 3770/2025 [1] of SRO |

2025 ఏప్రిల్ 16 వరకు రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియకు నిదర్శనంగా ఈసీ..

## 2024 జూన్ 28న ఎస్ఆర్వోకి లేఖ..

మేడ్చల్ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో 227 ప్రభుత్వ భూమి రిజిస్ట్రేషన్‌లపై, "పెన్ పవర్" వార్తా శీర్షికలతో అప్రమత్తమైన జిల్లా రెవెన్యూ అధికారులు.. 2024. జూన్ 28న కలెక్టర్ గౌతమ్ ఆదేశాలతో, మేడ్చల్ జిల్లా రిజిస్ట్రార్‌కి లేఖను పంపించారు.. ,227 మొత్తం 353.35 ఎకరాలు పోరంబోకు భూమిగా పేర్కొంటూ..! హైకోర్టు పరిధిలో ఉందని, వివరాలను లేఖలో పొందుపరుస్తూ, వెంటనే రిజిస్ట్రేషన్‌లు నిలిపివేయాలని, 7 పేజీల లేఖను జిల్లా రిజిస్ట్రార్‌కి పంపించారు.. మేడ్చల్ జిల్లా సబ్ రిజిస్ట్రార్ రెవెన్యూ లేఖను బేఖాతర్ చేస్తూ, నేటికీ నిరంతర ప్రక్రియగా రిజిస్ట్రేషన్‌లు కొనసాగటం సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి..

## 18 నెలలుగా నిరంతర రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ..

బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భుమిలో 2022 నుండి ధరణి రిజిస్ట్రేషన్‌లతో తెరలేపిన ఇద్దరు కలెక్టర్‌లు.. ఆతర్వాత వచ్చిన మూడవ ప్రస్తుత కలెక్టర్ హయాంలో సుమారు 18 నెలలుగా నిర్విరామంగా రిజిస్ట్రేషన్‌లు కొనసాగటం గమనార్హం.. మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో, సాయినాథ్ సొసైటీ అధ్యక్షుడి హోదాలో బొడ్డు రవిశంకర్ 2024 జనవరి 8 నుండి.. మేడ్చల్ ఎస్ఆర్వో కార్యాలయంలో, సొసైటీకి చెందిన 5 ప్లాట్‌ల రిజిస్ట్రేషన్‌లు ప్రారంభం అయ్యాయి పెన్ పవర్ దినపత్రికలో అక్రమ రిజిస్ట్రేషన్‌లపై వచ్చిన వరుస వార్తా కథనాలకు మేడ్చల్ జిల్లా రెవెన్యూ యంత్రాంగం, అప్రమత్తం అయింది..

## పెండింగ్‌లో పెట్టి.. తెలివిగా రిజిస్ట్రేషన్‌లు..!

అక్రమార్కుల అతి తెలివి తేటలు..! రెవెన్యూ అధికారుల పర్యవేక్షణా లోపం..! మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ అత్యుత్సాహం..! వెరసి వేలకోట్లు విలువైన ప్రభుత్వ భూమికి శఠగోపం.. 2024 జూన్ 28న రెవెన్యూ లేఖతో, మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ అత్యుత్సాహంతో మలుపు తీసుకున్నారు.. ఎస్ఆర్వో కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియలో కీలకంగా వ్యవహరించే బ్రోకర్‌ల తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు.. సబ్ రిజిస్ట్రార్‌కి భారీగా ముడుపులు చెల్లించి, రిజిస్ట్రేషన్‌లు పెండింగ్‌లో పెట్టడం..! ఆతర్వాత తమ రిజిస్ట్రేషన్ పెండింగ్‌లో ఉంచారని, ఓ అడ్వకేట్‌తో హైకోర్టులో పిటిషన్ వేసి, వారం వ్యవధిలో, ఆర్డర్ తెచ్చుకుని, రిజిస్ట్రేషన్‌లను పెండింగ్ నుండి తొలగించి సక్రమం చేసుకోవడం.. ఈ వ్యవహారం కొంత ఖర్చుతో కూడుకున్నదే అయినప్పటికీ.. ప్రభుత్వ భూమిని కొట్టేయడానికి ఆమాత్రం ఖర్చు చేస్తే తప్పేముందని అనుకుంటున్నారట..

- మొదటి పేజీ తరువాయి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలం బహదూర్‌పల్లి గ్రామ శివారు సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిలో నిరంతర రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ కొనసాగుతుంది.. మరోవైపు వేలకోట్ల విలువైన 353.35 ఎకరాల ప్రభుత్వ భూమిపై జిల్లా రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తున్నట్టు స్పష్టమవుతుంది.. ధరణీని అడ్డు పెట్టుకొని, నిషేధిత జాబితాలో ఉన్న ప్రభుత్వ భూమిని..! 2022 జనవరి నుండి ఇద్దరు కలెక్టర్‌లు (ఎస్.హరీష్-అమోయ్ కుమార్) 200 ఎకరాలను, ఇండ్ల ప్లాట్‌లుగా ఉన్న స్థలాన్ని అగ్రికల్చర్ భూమిగా మారుస్తూ ధరణీ రిజిస్ట్రేషన్‌లు, పట్టా పాసు బుక్కులు, జారీ చేయడం విశేషం.. కొద్ది రోజులకే అదే భూమిని, సుమారు రూ.17 కోట్లు ప్రభుత్వానికి చెల్లించి, మళ్ళీ నాలా కన్వర్షన్ చేయడం గమనార్హం..ప్రభుత్వ భూమిని బడా బాబులకు కట్టబెట్టే ప్రక్రియలో భాగంగా..! సీసీఎల్ఏ కమిషనర్‌తో పాటు, కలెక్టర్‌లు క్రియాశీలకంగా సహకరించారని సర్వత్రా ఆరోపణలు వచ్చాయి... సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిగా "ఎన్‌వోసీ"ని 2001 లోనే నిరాకరించిన సీసీఎల్ఏ కమిషనర్.. ఉన్నతమైన విధుల్లో ఉన్న అధికారులు.. ధరణీ లోపాలు గ్రహించిన కలెక్టర్‌లు, అక్రమార్కులకు ధరణీ రిజిస్ట్రేషన్‌లు ఏ ప్రాతిపదికన చేశారు..? దేనిని పరిగణలోకి తీసుకుని ఈ సాహసోపేత నిర్ణయాలకు ఒడిగట్టారు..?

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో భూ భారతి సమస్యలపై గ్రామ రెవెన్యూ సదస్సులు..
- రైతుల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్ ఆదేశాలు..
- బుధవారం మేడ్చల్ మడలంలోని సోమారం గ్రామంలో గ్రామ రెవెన్యూ సదస్సు..
- భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహణను పరిశీలించిన అదనపు కలెక్టర్..
- రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులు వెంటనే ఆన్‌లైన్‌లో నమోదుకు ఆదేశం..
- అర్జీదారులతో అధికారులు సౌమ్యంగా వ్యవహరించాలని సూచించారు..
- ప్రభుత్వ భూములు ఆక్రమణకి గుర్తైనట్లు, రెవెన్యూ దృష్టికి వస్తే చర్యలు చేపట్టాలి..
- ప్రభుత్వ భూముల పరిరక్షణకు రెవెన్యూ ప్రత్యేక దృష్టిసారించాలని స్పష్టం చేశారు..




# రైతుల సమస్య పరిష్కారంలో..! అలసత్వం తగదు..!

## మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..



**మేడ్చుల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూన్ 4:** మేడ్చుల్-మల్కాజ్‌గిరి జిల్లాలో నిర్వహిస్తున్న భూ భారతిలో రైతుల సమస్యలకు ఎలాంటి అలస్యం చేయకుండా.. సత్వరమే రైతులకు పరిష్కారం చూపుతూ, ప్రభుత్వంపై భరోసా కల్పించాలని..! భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ ప్రాముఖ్యతపై రైతులకు వివరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి అన్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో భాగంగా బుధవారం మేడ్చుల్ మండలం లోని సోమారం గ్రామంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సును అదనపు కలెక్టర్ పరిశీలించారు.. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి, పరిశీలించి, పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఆయన సూచించారు.

### ప్రభుత్వ భూముల పరిరక్షణకు పాటు పడాలి..

ఈ సదస్సుల ద్వారా రెవెన్యూ రికార్డ్‌లను సక్రమంగా నిర్వహించేందుకు, అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.. రెవెన్యూ సదస్సులు ఏవిధంగా ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారని రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆర్జీలను నిర్ధేశిత కోడ్‌లలో నమోదు చేయాలని, రైతులకు సంబందిత డాక్యూమెంట్లను జతచేయాలన్న విషయాన్ని తెలియజేయాలని సూచించారు. ఆర్జీదారులతో అధికారులు సౌమ్యంగా వ్యవహరించాలని ఆదేశించారు.. అధికారులు చొరవచూపి అవసరమైన సలహాలు, సూచనలను అందించాలన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గుర్తైనట్లు, రెవెన్యూ అధికారుల దృష్టికి వస్తే..! వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూముల పరిరక్షణకై పాటుపడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. ఆర్జీలు సమర్పించిన ప్రతి దరఖాస్తుదానికి రశీదులు ఇవ్వాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలోరెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

---

# మాలలకు మంచి పోస్టులు ఇయ్యాలంటే బయపడుతుండ్రు

**హైదరాబాద్ పెన్ పవర్:** మాలలకు మంచి పోస్టులు ఇవ్వాలంటే భయపడుతున్నారని, మాల, మాదిగల మధ్య గొడవలు పెట్టి వాళ్లు ముందుకు పోవాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని చెన్నారు ఎమ్మెల్యే వివేక్? వెంకటస్వామి అన్నారు. ఇవాళ జగిత్యాల జిల్లా మెట్?పల్లిలో మాలల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన చీఫ్?గెస్ట్?గా హాజరై మాట్లాడారు. ఇప్పటివరకు 100 అంబేద్కర్? విగ్రహాలకు సాయం చేశామన్నారు. ఎక్కడ విగ్రహం పెట్టాలన్న రూ. 50 వేలు ఇస్తామని చెప్పారు. 'అంబేద్కర్?స్ఫూర్తితో ఎన్ని ఒత్తిళ్లు వచ్చిన జాతి కోసం పోరాటం చేస్త. ఉమ్మడి రాష్ట్రంలో సీఎం కిరణ్ కుమార్ రెడ్డి కూడా నన్ను అణిచివేయాలని చూశారు. ఆయన పైనా పోరాటం చేశాను. మాలల పైన కుట్రతోనే ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ చేశారు. రిజర్వేషన్స్ పెంచకుండా ఎస్సీ వర్గీకరణ చేయడం అన్యాయం. తమిళనాడు తరహాలో ఎస్సీలకు రిజర్వేషన్లు పెంచాలి. మాలలు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారని నిరూపించేందుకు హైదరాబాదులో డిసెంబర్ లో భారీ సభ నిర్వహించి మన సత్తా చూపించాం. కులానికి సంబంధించి ఇంత పెద్ద సభ జరగడం దేశంలోనే మొదటిసారి అని నాతో ఓ పెద్దమనిషి అన్నాడు. ఆ సభ సక్సెస్ కాకపోతే నా రాజకీయ జీవితం ముగిసిపోయేది. మన జాతి ఐక్యతను నిరూపించుకున్నాం. కాళేశ్వరంలో వంశీకృష్ణకు ప్రోటో కాల్ ఇవ్వలేదు. మన సత్తా మనం చూపించుకోకపోతే ఇలాంటి అన్యాయాలే జరుగుతాయి. మనం ఒక తాటిపైకి వచ్చి మనజాతి కోసం పోరాడాలి. ' అని చెన్నారు ఎమ్మెల్యే వివేక్?వెంకటస్వామి అన్నారు.

# సంపన్నులకు డబ్బు కష్టాలు.. సగం మందికి కావాల్సినంత సంపాదన లేదంట..

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలో ఆదాయాలకు సంబంధించి నిర్వహించిన సర్వే పైలో సంపన్న భారతీయులకు సంబంధించి ఆసక్తికర విషయాలు కనుగొన్నారు. హై నెట్వర్త్ ఇండివిద్యువల్స్ తమ ఆర్థిక లక్ష్యాలను అందిపుచ్చుకోవటంలో విఫలమౌతున్న ట్లు తేలింది. వారు పన్ను తర్వాతి ఆదాయంలో కనీసం 20 శాతం కంటే తక్కువ డబ్బు దాచుకోగలుగుతున్న వారి సంఖ్య 43 శాతంగా ఉన్నట్లు తేలింది. తాజాగా డన్ & బ్రాడ్స్ట్రీట్‌తో కలిసి మార్సెల్లస్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ నిర్వహించిన ఇండియా వెల్త్ సర్వే 2025 సంపన్న భారతీయుల వాస్తవ ఆర్థిక అంతరాల పరిస్థితులను వెలుగులోకి తీసుకొచ్చింది. వీరు ఏడాదికి రూ.20 లక్షల కంటే ఎక్కువ సంపాదిస్తున్నప్పటికీ సగం మందికి చెల్లించాల్సిన రుణాలు ఉన్నట్లు వెల్లడైంది. ప్రతి 10 మందిలో నలుగురు పిల్లల చదువులు, రిటైర్మెంట్, సొంత ఇంటి కల వంటి లక్ష్యాలను చేరుకోవటానికి ఇబ్బంది పడుతున్నట్లు చెబుతున్నారు. సర్వేలో పాల్గొన్నవారిలో 29 శాతం మంది తమకు డబ్బు దాచుకునే క్రమశిక్షణ లేదని చప్పగా.. 21 శాతం మందికి సరైన పెట్టుబడి మార్గాలు తెలియవని



తేలింది. ఇక పోతో 40 శాతం మంది తమ పెట్టుబడులపై తక్కువ రాబడులను పొందుతున్నట్లు చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో తమ ఆర్థిక భద్రత లక్ష్యాలను చేరుకోవటంలో విఫలమౌతున్నట్లు వెల్లడైంది. దాదాపు 14 శాతం మంది ఎమర్జెన్సీ ఫండ్ కూడా కలిగి లేరని తేలింది. మొత్తం మీద సగం మందికి మాత్రమే గ్లోబల్ లేదా మల్టీ అసెట్ ఇన్వెస్ట్మెంట్లపై అవగాహన కలిగి ఉన్నారని సర్వేలో వెల్లడైంది. చాలా మంది హెచ్ఎన్ఐలు తమ పెట్టుబడిలో రియల్ ఎస్టేట్ ఆస్తులు ఎక్కువగా కలిగి ఉన్నట్లు తేలింది. 87 శాతం మంది అడ్వైజర్లపైనే ఆధారపడి తమ పెట్టుబడులను కొనసాగిస్తున్నట్లు తేలింది. ఈ సర్వేతో పెరుగుతున్న భారత ఆర్థిక వ్యవస్థలో ప్రజలకు మెరుగైన ఆర్థిక అక్షరాస్యత, అనేక పెట్టుబడుల్లోకి డబ్బు డైవర్సిఫికేషన్, ఉచిత అడ్వైజరీ సేవల ప్రాముఖ్యత అవసరమని హైలైట్ చేస్తోంది. మొత్తానికి సంపన్నులు తమ భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవటంలో వెనుకబడి ఉన్నట్లు సర్వే కుండబద్ధలు కొట్టింది.

# రాజోలిలో ఇథనాల్ చిచ్చు: రైతుల ఆందోళనతో తీవ్ర ఉద్రిక్తత

**హైదరాబాద్ పెన్ పవర్:** జోగులాంబ గద్వాల జిల్లా, రాజోలి మండలంలోని పెద్ద ధన్వాడ వద్ద ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటు వ్యవహారం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తున్న రైతులు బుధవారం ఆందోళనను ఉద్ధృతం చేసి, నిర్మాణ ప్రాంతంలోకి చొచ్చుకెళ్లి విధ్వంసానికి పాల్పడ్డారు.. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో భయానక వాతావరణం నెలకొంది. పెద్ద ధన్వాడ వద్ద గాయత్రి కంపెనీ ఇథనాల్ పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. అయితే, ఈ పరిశ్రమ ఏర్పాటును స్థానిక రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దాదాపు 12 గ్రామాల ప్రజలు ఈ ఆందోళనలో పాలుపంచుకుంటున్నారు. మంగళవారం కంపెనీ ప్రతినిధులు పరిశ్రమ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు కూలీలను తీసుకురావడంతో రైతుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది.




ఈ నేపథ్యంలో, బుధవారం ఉదయం పెద్ద ఎత్తున రైతులు, మహిళలు పరిశ్రమ ఏర్పాటు చేయతలపెట్టిన ప్రాంతానికి చేరుకున్నారు. పోలీసుల బందోబస్తు ఉన్నప్పటికీ, ఆందోళనకారులు నిర్మాణ పనుల కోసం ఏర్పాటు చేసిన టెంట్లను పీకివేశారు. అక్కడున్న సామగ్రిని ధ్వంసం చేశారు. పనులు చేసేందుకు వచ్చిన కూలీలను రాళ్లతో తరిమికొట్టడంతో వారు భయంతో అక్కడి నుంచి పరుగులు తీశారు. ఈ ఘటనతో పెద్ద ధన్వాడలో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. రైతులను శాంతింపజేసేందుకు చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. అయినప్పటికీ, రైతులు తమ ఆందోళన విరమించేది లేదని, పరిశ్రమ ఏర్పాటును అడ్డుకుని తీరుతామని స్పష్టం చేస్తుండటంతో ఉద్రిక్తత కొనసాగుతోంది.

# వాడిగా, వేడిగా జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం.. నిధులపై ఈటల రాజేందర్ నిలదీత

- జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో వివిధ అంశాలపై చర్చ
- వీధి దీపాలు, నాలాలు, వరదలు, ట్రాఫిక్‌పై ప్రశ్నల వర్షం
- అన్ని ప్రాంతాలకు సమానంగా నిధులు ఇవ్వాలని ఈటల డిమాండ్
- మూసీ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని ఈటల హామీ



**హైదరాబాద్ పెన్ పవర్** జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం బుధవారం వాడీవేడిగా జరిగింది. నగరంలోని పలు కీలక సమస్యలపై కార్పొరేటర్లు, ఎక్స్ అఫిషియో సభ్యులు, మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి, ఉన్నతాధికారులు విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా వీధి దీపాల నిర్వహణ, నాలాల విస్తరణ పనులు, వర్షాకాలంలో ఎదురవుతున్న వరదల సమస్య, నగరంలో పెరిగిపోతున్న ట్రాఫిక్ ఇబ్బందులు వంటి అనేక అంశాలపై సభ్యులు ప్రశ్నలు లేవనెత్తగా, అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, నగరంలోని రైల్వే క్రాసింగ్‌ల వద్ద నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. నిధుల కేటాయింపు విషయంలో పక్షపాతం తగదని, కేవలం గట్టిగా మాట్లాడే కార్పొరేటర్లకే నిధులు కేటాయించే పద్ధతిని విడనాడాలని అన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా, సమస్యలు ఉన్న అన్ని ప్రాంతాల అభివృద్ధికి సమానంగా నిధులు కేటాయించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నేతలు మాట్లాడుతూ, చారిత్రక మూసీ నది పునరుజ్జీవం కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందేలా ఎంపీ ఈటల రాజేందర్ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఈటల, నగరాభివృద్ధికి తాను ఎప్పుడూ మద్దతుగా నిలుస్తానని, అవసరమైన తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు.

## ఆర్మీ జవాను భూ సమస్యను పరిష్కరించిన మంత్రి నారా లోకేష్

**హైదరాబాద్ పెన్ పవర్** దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడే ఆర్మీ జవాన్ కు మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. శ్రీ సత్యసాయి జిల్లా అమరాపురం మండలం కె.శివరంలో తన భార్య తల్లిదండ్రులకు చెందిన రెండెకరాల భూమిని కబ్జా చేశారంటూ రాష్ట్రానికి చెందిన బీఎస్ఎఫ్ జవాన్ డి.నరసింహామూర్తి జమ్ముకశ్మీర్ నుంచి సెల్ఫీ వీడియో విడుదల చేయడం సంచలనం రేపింది. అమరాపురం మండలం ఉదుకూరుకు చెందిన నరసింహామూర్తి దేశ సరిహద్దుల్లో జవాన్ గా విధులు నిర్వహిస్తున్నారు. వైసీపీ హయాంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేసిన నాగరాజు అనే వ్యక్తి తమ భూమిని కబ్జా చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలంటూ సెల్ఫీ వీడియో ద్వారా మంత్రి నారా లోకేష్ ను జవాన్ విజ్ఞప్తి చేశారు. సదరు వీడియోపై తక్షణమే స్పందించిన మంత్రి నారా లోకేష్.. భూ సమస్యను పరిష్కరించాలంటూ అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు సర్వే జరిపి పోలీసుల సమక్షంలో హద్దులు నిర్ణయించడంతో సదరు భూ సమస్య పరిష్కారమైంది. మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకుని తమకు అండగా నిలవడం పట్ల జవాన్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మిగనూరులో 'వెన్నుపోటు దినం'

**హైదరాబాద్ పెన్ పవర్:**
టీడీపీ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేస్తోందని ఆరోపిస్తూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 'వెన్నుపోటు దినం' సందర్భంగా ఎమ్మిగనూరులో ఘనంగా ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారి నేతృత్వంలో స్థానిక పార్టీ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.
ఈ ర్యాలీలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ విభాగ అధ్యక్షులు వై.రుద్ర గౌడ్ రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి ,పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ గారు వీరితోపాటు వేలాదిమంది పార్టీ శ్రేణులు పాల్గొని నినాదాలతో కూటమి ప్రభుత్వ తీరును ఖండించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ గారికి వినతిపత్రాన్ని అందజేశారు. ఇందులో కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్, 143 హామీల అమలుపై విఫలమై ప్రజలను మోసం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు.
ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ బుట్టా రేణుక గారు,
"కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ప్రతి వర్గాన్ని నిరాశపరిచింది. రైతులకు ఇచ్చే పెట్టుబడి సాయం 'రైతు భరోసా', విద్యార్థుల కోసం 'విద్యా దీవెన', 'వసతి దీవెన', మహిళల కోసం 'ఆడబిడ్డ నిధి', 'అమ్మ ఒడి', నిరుద్యోగులకు భృతి వంటి పథకాలన్నీ ఊహలకే పరిమితమయ్యాయి. సంవత్సరంలోనే ప్రతి ఒక్కరికి లక్షల్లో బకాయిలు ఏర్పడ్డాయి. పెన్షన్లు తగ్గించబడ్డాయి. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. సంక్షేమం గాలికొదిలారు" అని తీవ్రంగా విమర్శించారు.
అలాగే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై, నేతలపై, సామాజిక ఉద్యమకారులపై, జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టి, అరెస్టులు చేయడం కూటమి ప్రభుత్వ తీరును చూపిస్తోందని ఆమె అన్నారు. అధికారులను కూడా వేధించడమే కాకుండా, పలువురు ఐపీఎస్ అధికారులను టార్గెట్ చేయడం కక్షసాధింపు చర్యలకే నిదర్శనమన్నారు."ప్రజల జీవితాల్లో మార్పు తేవాలని చెప్పిన ప్రభుత్వం, నాశనం చేసిన పాలనను నెరవేరుస్తోంది. ఈ మోసపూరిత ప్రభుత్వ తీరుపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరికి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా మా గళాన్ని వినిపించుకుంటున్నాం" అని బుట్టా రేణుక స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# చింతలపూడి లో భారీగా నిర్వహించిన వెన్నుపోటు దినం కార్యక్రమం

**హైదరాబాద్ పెన్ పవర్:**వెన్నుపోటు దినం ర్యాలీ చింతలపూడి మండలం మార్కెట్ యార్డ్ నుండి తహిసీల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు చేసి ప్రజలను ఆదుకోవాలని తహిసీల్దార్ కి వైసీపీ కన్వీనర్ విజయరాజు వినతి పత్రం అందచేసారు. విజయరాజు మాట్లాడుతూ కూటమి వచ్చి ఏడాది పూర్తయినా కూడా ఒక్క హామీని ఇవ్వకపోవటం వెన్నుపోటు కాదా. జగన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏడాదిలో అమలు చేస్తే కూటమి ప్రభుత్వం హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది ఇది వెన్నుపో టు. నీకు పదిహేను నీకు పదిహేను,నీకు పద్దెనిమిది నీకు పద్దెనిమిది అని మోసం చేయటం వెన్నుపోటు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవ డం,వారికీ ఇస్తాన న్న ఇరవై వేలు ఇవ్వకపోవ టం వెన్నుపోటు. వాలంటీర్లకు పదివేలు ఇస్తానని వారిని తీసేయటం వెన్నుపోటు . ఇంటింటికి రేషన్ ఇచ్చే వాహనాలను తీసేసి ప్రజలను ఎండలోనూ వానలోను నిలబెట్టటం వెన్నుపోటు కాదా. నిరుద్యోగ భృతి ఇస్తాను అనడం వెన్నుపోటని అన్నారు.

# గాన గాంధర్వుడి విగ్రహ ఏర్పాటు నిర్ణయం హర్షణీయం

**హైదరాబాద్ పెన్ పవర్:** గాన గాంధర్వుడిగా తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహాన్ని రవీంద్రభారతిలో ఏర్పాటు కు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని ద మ్యూజిక్ కల్చరల్ అసోసియేషన్ పేర్కొంది. ఎస్పీ బాలసుబ్రమణ్యం 79వ జయంతి సందర్భంగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి అచ్యుత రామరాజు, కృష్ణమూర్తి లు మాట్లాడారు. 50 సంవత్సరాల పాటు సుమారు 45 వేల పాటలతో తెలుగుజాతి కీర్తిని యావత్ ప్రపంచానికి చాటిన గానగంధర్వుడు ఎస్పి బాలసుబ్రమణ్యం అంటూ కొనియాడారు. తెలుగుజాతి ప్రతిష్టను ప్రపంచ నలుమూలలకు తెలిసేలా చేసిన బాలసుబ్రమణ్యం విగ్రహాన్ని రాష్ట్ర రాజధాని లో ఏర్పాటు చేయాలని తాము విన్నవించగా సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు జూపల్లి కృష్ణారావు, దుద్దిల్ల శ్రీధర్ బాబులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వర్షాకాల సన్నద్ధత: సీఎం రేవంత్ కీలక ఆదేశాలు



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ వర్షాకాల సన్నద్ధత సీఎం రేవంత్ కీలక ఆదేశాలు తెలంగాణలో వర్షాకాల సన్నద్ధతకు సంబంధించి అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు జారీ చేశారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ బృందాలు 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వర్షాలు, వరదలకు సంబంధించి ఐసీసీసి,నుంచి మానిటరింగ్ చేసేలా ఓ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. హైదరాబాద్ లో పోలీస్, ట్రాఫిక్, హైడ్రా, జిహెచ్ఎంసి విభాగాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. 141 వాటర్ లాగింగ్ పాయింట్లలో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పనుల్లో పురోగతిపై ఆరా తీశారు.

# పర్యావరణ పరిరక్షణ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**సిబుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సూచించారు. ఇలా అయితేనే మనం అందరం భావితరాలకు మంచి గాలి నీరు నేల అందించే వారమవుతామని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయ ఆర్ సి పురం సహాయ పర్యావరణ శాస్త్రవేత్త టి. రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సూచించారు. ఎమ్మెల్యేగా శ్రీగణేష్ విజయం సాధించి నేటికి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మోండా మార్కెట్ డివిజన్, అంబేద్కర్ నగర్ లో కాంగ్రెస్ నాయకురాలు సీ వైష్ణవి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్ లో ముఖ్య అతిథిగా శ్రీ గణేష్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసిన వైష్ణవి యాదవ్ కు అభినందనలు తెలిపారు. మిగతా నాయకులు కూడా ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని స్వంచించారు. అధికారంలో ఉన్నామా లేమా అని చూసుకోకుండా సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందాలని తెలిపారు.

# మొదటిసారి ఏఆర్ అధారిత ఓపీడీ సేవలు

**హైదరాబాద్ పెన్ పవర్:**.ప్రపంచంలోనే మొట్ట మొదటి ఏఆర్ ఆధారిత ఓపీడీ సేవలు కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ లో అందుబాటులోకి వచ్చాయని హాస్పిటల్ ఎండీ డా. గురువా రెడ్డి తెలిపారు. బేగంపేటలోని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రముఖ మీడియా టెక్నాలజీ (స్కియ)తో కలసి రూపొందించిన ఆగ్మంటెడ్ రియాలిటీ (ఏ ఆర్) ఆధారిత ఓపీడీ సేవలను గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వైద్యులు వివరించారు. ఈ సందర్భంగా గురువా రెడ్డి మాట్లాడుతూ వైద్య రంగంలో ఈ యాప్ వినియోగం విప్లవాత్మక మార్పుగా చెప్పుకోవచ్చని తెలిపారు. శస్త్ర చికిత్సల నావిగేషన్ రంగంలో ప్రపంచంలోనే మొట్టమొదటి సారి ఆధారిత ప్రిస్క్రిప్షన్ ఓపీడీలో రోగి విద్య కోసం ఏఆర్ టెక్నాలజీ వినియోగం తమ హాస్పిటల్ లో ప్రవేశ పెట్టినట్లు పేర్కొన్నారు. ఈ విధానంలో రోగి యొక్క వ్యాధి, చికిత్సలపై 100శాతం కచ్చితమైన అవగాహణ వైద్యులకే కాకుండా రోగులకు కూడా తెలుస్తుందని అన్నారు. ఇప్పటికే అనేక మంది రోగులకు ఈ విధానంలో వైద్యం అందచేసి 100శాతం సక్సెస్ సాధించినట్లు వెల్లడించారు.

# రాత్రికి రాత్రే దుకాణాలు కూల్చివేసారు

**హైదరాబాద్ పెన్ పవర్:**మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధి లోని మిర్జాల్ గూడా రోడ్ పై ఉన్న వాణిజ్య సముదాయాలను నిన్న రాత్రి షాప్ యజమానులకు ఎలాంటి సమాచారం లేకుండా కూల్చివేసి షాప్ లో ఉన్న నగదు, వస్తువులను అపహరించారని షాప్ యజమానులు నిరసన వ్యక్తం చేసారు. తమకు ఎలాంటి సమాచారం లేకుండా ప్లాట్ యజమానులు తమ షాప్ లను ధ్వంసం చేసారని ఆవేదన వ్యక్తం చేసారు. ప్లాట్ యజమాని మరియు షాప్ యజమానులు మధ్య కోర్ట్ లో వివాదం నడుస్తున్నపడికి కొందరు రాజకీయ నాయకులు అండతో, జిహెచ్ఎంసి అధికారులకు లంచం ఇచ్చి తమని బలవంతంగా ఖాళీ చేపించే ప్రయత్నం చేస్తున్నారని వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## ఎర్రగడ్డలో రోగులను పరామర్శించిన మంత్రి దామోదర



హైదరాబాద్ పెన్ పవర్:ఎర్రగడ్డ మానసిక ఆరోగ్య కేంద్రంలో అస్వస్థతకు గురైన బాధితులను రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పరామర్శించారు. జరిగిన సంఘటన పై మంత్రి విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు చేపడుతున్నామని మంత్రి వెల్లడించారు. ఆస్పత్రి డైట్ కాంట్రాక్టర్ ను తొలగించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. బాధితులకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామన్నారు. అస్వస్థతకు గురైన వారందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు.

## మంచినీటి పైపు లైన్లను ప్రారంభించిన ఎంపి ఈటల

హైదరాబాద్ పెన్ పవర్: వార్డు 5 జ్యోతి కాలనీలో 50 లక్షల రూపాయలతో చేపట్టిన నీటి సరఫరా పైపు లైన్ పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ స్థానిక యంపీ ఈటెల రాజేందర్, బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని, నియోజకవర్గంలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఉండాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో, ఉన్నతాధికారులతో మాట్లాడి 5.9 యం జి డి ఉన్న నీటి సరఫరాను 1 యం జి డి పెంచి 6.9 యం జి డి చేపించానని,ఆ నీటి నిల్వ చేసుకోవడానికి రిజర్వాయర్లు కూడా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో సరిపడా లేకపోవడంతో ఇటీవల వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి ని స్వయంగా కంటోన్మెంట్ బోర్డు కార్యాలయానికి ఆహ్వానించి బోర్డు %జజూ%, మరియు ఇతర అధికారులతో సమావేశం ఏర్పాటు చేయించి రిజర్వాయర్ల నిర్మాణానికి కూడా ప్రత్యేక నిధులు తీసుకు వచ్చి పూర్తి చేయించడానికి కృషి చేస్తున్నానని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీ వాసులు ఉన్నారు.

## సూట్ కేసులో మహిళ మృతదేహం



హైదరాబాద్ పెన్ పవర్: బాచుపల్లి పియస్ పరిధిలోని డా..రెడ్డీస్ ల్యాబ్ వద్ద దారుణం జరిగింది. బాచుపల్లి లోని డా.రెడ్డీస్ ల్యాబ్ గోడపక్కన గల నిర్మానుష్య ప్రాంతంలో ఒక సూట్ కేసునుంచి ఘోర దుర్వాసనను వచ్చింది. స్థానికుల సమాచారంతో బ్యాగ్ ను ఓపెన్ చేసి బాచుపల్లి పోలీసులు కంగు తిన్నారు. బ్యాగ్ లో కుళ్లిన గుర్తు తెలియని ఆడమృతదేహం(25) (మెరూన్ కలర్ డ్రెస్) లో లభ్యం అయింది. బాలానగర్ డిసిపి సూచనలతో జరిగిన హత్యకేసులో పోలీసుల ముమ్మర దర్యాప్తు జరుపుతున్నారు...

# వైసీపీ ది గొడ్డలి పోటు దినం

హైదరాబాద్ పెన్ పవర్:బుధవారం రాష్ట్రవ్యాప్తంగా వైసిపి తుడిచిపెట్టుకుపోయినా వైసిపి నేతలకు చలనం లేదని వైసిపి పై గొడ్డలి పోటు దినం నిరసన కార్యక్రమం టిడిపి యూత్ - టీ ఎన్ ఎస్ ఫ్ అధ్వర్యంలో చేయటం జరిగిందనీ ఈ కార్యక్రమానికి టిడిపి సీనియర్ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోసం ద్రోహం పార్టీ ఫిరాయింపులతో ప్రభుత్వాన్ని పడదోసి అధికార పీఠాన్నించుకుంటే అది కచ్చితంగా వెన్నుపోటు అవుతుందని కానీ ప్రజాభిప్రాయాన్ని వెన్నుపోటుగా పేర్కొనడం వైసిపి పార్టీకే చెల్లిందని అన్నారు.సరిగ్గ ఏడాది క్రితం 2024 జూన్ 4 వ తేదీన జగన్ పాలన అంతమైన రోజు ఐదేళ్ల నిర్బంధానికి స్థిరపడిన రోజునీ స్వేచ్ఛకు పడిన సంకెళ్లు తెగిన రోజనీ అన్నారు.కానీ వైసీపీ పార్టీ ప్రజా తీర్పుకు విరుద్ధంగా వెన్నుపోటు దినమంటూ నిరసన తెలపడం సిగ్గు తేటని అన్నారు.జగన్ తన ఐదేళ్లపాటు మద్యం మాఫియా ఇసుక మాఫియా గంజాయి ఎర్రచందనం స్మగ్లింగ్ వైసిపి జగన్ అనుంగ అనుచరులు అటవీశాఖ భూములు అలాగే నిరుపేదల భూములకు సైతం ఆక్రమణలు చేసిన గొప్ప ఘన పాటీలు వైసిపి పెద్దలు అని అన్నారు.మద్యపాన నిషేధం చేస్తానన్న జగన్ ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు.తన ఐదేళ్ల పాలనలో యువతను భారీ ఎత్తున మోసం చేసి కేవలం వాలంటరీ వ్యవస్థ పెట్టి నిరుద్యోగులను మభ్యపెట్టిన ఘనత జగన్దని అన్నారు ఎన్నికల ముందు పెద్దపెద్ద హామీలు ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ అంటూ యువతను మోసం చేశారని అన్నారు.జగన్ తన ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ వేసిన పాపాన పోలేదని అన్నారు. అందుకనే నేడు వెన్నుపోటు దినం అనే బదులుగా వైసిపి గొడ్డలిపోటు దినం అంటే సరిపోతుందని అన్నారు. జగన్ తన ఐదేళ్ల చీకటి పాలనను చంద్రహాసం లాంటి మన చంద్రుడు మన చంద్రన్న వెలుగులు నింపడం జరిగిందని అన్నారు.ఈ ఐదేళ్లలో ఎక్కడ ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేసిన దాఖలాలు లేవని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్ అండ్ బి రోడ్లు గ్రామాల్లో పట్టణాల్లో సీసీ రోడ్లు డ్రైనేజీలు మొదలగు ప్రజా అవతరణకు భయపడే తూర్పు మాట్లాడుతూ ముందుకు సాగుతుంటే దీన్ని ఓర్వలేని జగన్ కూటమి ప్రభుత్వం పై విషం చిమ్ముతున్నారని అయినా ప్రజలు మీ కుతంత్రాలు నమ్మే పరిస్థితులు లేరన్నారు.ప్రజా తీర్పుని గౌరవించలేని వైసిపి పార్టీ రాజకీయ సమాధి కావడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు యూత్ టీఎనెస్ఎఫ్ సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు

# స్థానిక క్యాబ్ వెండర్స్ అవకాశాలు ఇవ్వాలి

హైదరాబాద్ పెన్ పవర్:కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఇంకా ఇతర రాష్ట్రాల పెత్తందారుల జులుం ఏంటని తెలంగాణ లోకల్ క్యాబ్ వెండర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బంగి మల్లేష్ కురుమ ఆధ్వర్యంలో బోరబండ లో మీడియా సమావేశం నిర్వహించారు. హైటెక్ సిటీ లో క్యాబ్ వేండర్స్ గా ముంబై, చెన్నై, నోయిడా, ఢిల్లీ, బెంగళూరు రాష్ట్రాల వారికి అవకాశాలు ఇస్తూ తెలంగాణ లోకల్ క్యాబ్ వెండర్స్ అవకాశం ఇవ్వడం లేదని వాపోయారు. మన తెలంగాణ రాష్ట్ర క్యాబ్ డ్రైవర్స్, వెండర్స్ సమస్యలు తీరాలంటే తమకు అసోసియేషన్ ఉండాలని దాదాపు 100 మందితో కూడిన తెలంగాణ లోకల్ క్యాబ్స్, వెండర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అధ్యక్షుడిగా బంగి మల్లేష్, ఉపాధ్యక్షుడిగా గద్వాల వెంకటేష్, జనరల్ సెక్రెటరీగా గోపు రవీందర్, జాయింట్ సెక్రటరీగా వాసలి మధు, ట్రెజరర్ గా వెంకటేష్ ను నియమించడం జరిగిందన్నారు. లోకల్ క్యాబ్ డ్రైవర్స్, వెండర్స్కు ఎటువంటి సమస్యలు వచ్చినా 24/7 వారికి అందుబాటులో ఉంటామన్నారు. హైదరాబాద్ ఫ్రీ జోన్ కనుక అందరికీ అవకాశం ఇచ్చినట్లే మొదటిగా స్థానిక లోకల్ క్యాబ్ వెండర్స్ కు అవకాశం కల్పించాలని సాఫ్ట్వేర్, ఐటి కంపెనీలను కోరారు. లేనియెడల లోకల్ క్యాబులను నిలిపివేసి నిరసనలు తెలుపుతామన్నారు. బయటి రాష్ట్రాల వెండర్స్కు అవకాశం ఇస్తూ సబ్ వేండర్స్ గా మాత్రమే లోకల్ వెండర్స్కు అవకాశం కల్పిస్తూ తమ కష్టార్ జీతాన్ని నాన్ లోకల్ వెండర్స్ లాభాలను అర్జిస్తున్నాయని వాపోయారు.

# సింహ వాహనంపై అనంతతేజోమూర్తి

హైదరాబాద్ పెన్ పవర్:తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి బ్రహ్మోత్సవాల్లో మూడో రోజైన బుధవారం ఉదయం అనంతతేజోమూర్తి గోవిందరాజస్వామి సింహ వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 7 నుండి 9 గంటల వరకు వాహనసేవ వైభవంగా జరిగింది. వాహనం ముందు గజరాజులు ఠీవిగా నడుస్తుండగా, భక్తజన బృందాల కోలాటాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

మృగాల్లో రారాజు సింహం. గాంభీర్యానికి చిహ్నం సింహం. యోగశాస్త్రంలో సింహం వాహనశక్తికి, శీఘ్రగమన శక్తికి ఆదర్శంగా భావిస్తారు. భక్తుడు సింహబలం అంతటి భక్తిబలం కలిగినప్పుడు భగవంతుడు అనుగ్రహిస్తాడు. అనంతతేజోమూర్తి శ్రీనివాసుడు రాక్షసుల మనసులలో సింహంలా గోచరిస్తాడని స్తోత్రవ్మాయం కీర్తిస్తోంది. అందుకే ధీరోదాత్తుడైన శ్రీ వేంకటేశ్వరుడు సింహవాహనాన్ని అధిరోహిస్తాడు.

అనంతరం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు స్నపనతిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పలురకాల పండ్ల రసాలతో అభిషేకం చేశారు. సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు ఊంజల్ సేవ వైభవంగా జరగనుంది. రాత్రి 7 నుండి 9 గంటల వరకు ముత్యపుపందిరి వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిస్తారు.

# మా భూములే లాక్కుంటారా అంటూ కడుపుమండి తిరగబడ్డ రైతులు

జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద ధన్వాడలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. మా భూములే లాక్కుంటారా అంటూ కడుపుమండి రైతులు తిరగబడ్డారు. ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున రైతులు ఆందోళన చేపట్టారు. గాయత్రి ఇథనాల కంపెనీకి చెందిన కార్లు, టెంట్లను రైతులు ధ్వంసం చేశారు. పరిశ్రమకు చెందిన టెంట్లు, కంటైనర్ డబ్బాలకు రైతులు నిప్పు పెట్టారు. కంపెనీ నిర్మాణ పనులు చేస్తున్న కూలీలను కర్రలు చేత పట్టుకొని తరిమేశారు. ఆందోళన చేస్తున్న రైతులను పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. రైతులు భారీ సంఖ్యలో ఉండటంతో పోలీసులు నిలువరించలేకపోయారు. గతంలో పనులు నిలిపివేస్తామని ప్రభుత్వం చెప్పింది. కానీ మరోసారి కంపెనీ యాజమాన్యం పనులు ప్రారంభించడంతో రైతులు ఆందోళనకు దిగి వాహనాలను తగలబెట్టారు.

- **ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున రైతులు ఆందోళన**
- **పరిశ్రమకు చెందిన టెంట్లు, కంటైనర్ డబ్బాలకు రైతులు నిప్పు**

# బాలికపై లైంగిక దాడి ఇద్దరిపై పోక్సో కేసు నమోదు

**హైదరాబాద్ పెన్ పవర్:** అన్నా, అంకుల్ అని తమను ఆప్యాయంగా పిలిచే బాలికపై ఇద్దరు అమానుషంగా వ్యవహరించారు. వేర్వేరు సందర్భాలలో ఆ బాలిక నిస్సహాయతను అవకాశంగా తీసుకొని ఇద్దరు లైంగిక దాడికి ఒడిగట్టారు. దళిత మైనర్ బాలికపై దాష్టీకానికి పాల్పడిన ఇద్దరిపై సైదాబాద్ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే బాలిక (16) ఇటీవల పదవ తరగతి పూర్తి చేసింది. తనను ఆటోలో స్కూల్కు తీసుకెళ్లే వ్యక్తిని బాలిక అంకుల్ అని పిలిచేది. అదే వ్యక్తి మాయమాటలతో బాలికను లోబరుచుకొని తన నివాసం లో పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. మరో సందర్భంలో బాలిక నివాసానికి సమీపంలో ఉండే ఓ యువకుడు టీవీ చూడటానికి తమ ఇంటికి వచ్చిన బాలికను లోబర్చుకుని లైంగిక దాడి చేశాడు. కొద్ది రోజులకు బాలిక ఈ విషయాన్ని తండ్రి, ఇతర బంధువులకు తెలియజేయడంతో సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలికను భరోసా కేంద్రానికి తరలించిన పోలీసులు..నిందితులు ఇద్దరినీ అదుపులోకి తీసుకొని విచారణ అనంతరం జైలు కు రిమైండ్ కి తరలించారు...

# ప్రైవేటు స్కూల్ టీచర్ల శిక్షణ కార్యక్రమం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉపాధ్యాయులు నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ విద్యార్థులకు బోధిం చి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని సంతోష్ నగర్ ఏసీపీ సుఖ్ దేవ్ సింగ్ అన్నారు. వినయ్ నగర్ కమ్యూనిటీ హాల్ లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న సైదాబాద్ మండల ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని ఏసీపీ ప్రారంభించారు.విద్యార్థి భవిష్యత్తు ప్రాథ మిక విద్య కీలకమని అన్నారు. ఉపాధ్యాయుల్లో బోధన సామ ర్థ్యాలను పెంపొందించడానికి సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు

విద్యార్థుల భవితకు బాటలు వేయండి విద్యార్థులకు చక్కగా బోధించి వారి విద్యాభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు.అసోషియేషన్ నేత వీరేందర్ బాబు మాట్లాడుతూ ఈ శిక్షణలో ప్రతీ ఉపాధ్యా యుడు చర్చలో పాల్గొని తమకున్న సందేహా లను నివృత్తి చేసుకుంటూ న్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని 40 ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మలబార్ డైమండ్స్ కొత్త షోరూమ్ ప్రారంభం

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రముఖ ఆభరణాల రిటైల్ విక్రయ సంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తన సరికొత్త షోరూమ్ను ఎ.ఎస్. రావు నగర్లో ఏర్పాటు చేసింది. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మ రెడ్డి, కార్పొరేటర్ శ్రీమతి శిరీష రెడ్డి తో కలిసి ఈ షోరూంను ప్రారంభించారు. నగరానికి చెందిన ప్రముఖులు, వినియోగదారులు, మలబార్ యాజమాన్య బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎ.ఎస్. రావు నగర్ ప్రజలకు మా అత్యద్భుతమైన ఆభరణాల సేకరణలు, ప్రపంచస్థాయి షాపింగ్ అనుభూతిని అందించడానికి మేమెంతో సంతోషిస్తున్నామని మలబార్ గ్రూప్ చైర్మన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎ.ఎస్. రావు నగర్ షోరూం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని కంపెనీ కస్టమర్లకు ప్రత్యేక ప్రారంభ ఆఫర్లను ప్రకటించింది

# అభివృద్ధిని చూసి ఓర్వలేక నీచ రాజకీయాలు చేస్తున్న వైసిపి



**హైదరాబాద్ పెన్ పవర్:** అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసిపి పార్టీ నాయకులు నీచ రాజకీయాలను చేస్తున్నారని తుగ్గలి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు. బుధవారం రోజున తుగ్గలి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ తుగ్గలి మండల అధ్యక్షులు ఆర్ తిరుపాల్ నాయుడు,తుగ్గలి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు కొమ్ము వెంకటేశ్ మాట్లాడుతూ సరిగ్గా ఏడాది క్రితం జూన్ 4 2024న ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఒక చారిత్రక తీర్పు ద్వారా రాక్షస పాలనకు తెరదించారని,ప్రజలను మోసం చేసి భయానక వాతావరణం సృష్టించిన మానసిక స్థిరత్వం లేని నేతకు తగిన బుద్ధి చెప్పారన్నారు.ఐదేళ్ల పాలనలో చేసిన అన్యాయాలకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిజమైన ప్రాయశ్చిత్తం చేయాల్సి వచ్చింది.ఈ చారిత్రక దినాన్ని "వెన్నుపోటు దినంగా" అభివర్ణించడం వైఎస్సార్ కాంగ్రెస్ నేతల అవివేకానికి, భ్రమకు నిదర్శనమన్నారు. మోసకారి జగన్ ను విశ్వరూపాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారని,ఈ రోజును వారు "పశ్చాతాప దినంగా" జరుపుకోవడం మంచిదని వారు తెలియజేశారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజానుకూల నిర్ణయాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూస్తున్న వైసీపీ నేతలు అసహనానికి లోనవుతున్నారు. అందువల్లే వారు మళ్ళీ అబద్ధాల ప్రచారానికి తెరలేపుతున్నారు.జగన్ మోహన్ రెడ్డి తన కుటుంబ సభ్యులను సైతం రాజకీయ ప్రయోజనాల కోసం వెన్నుపోటు పొడిచిన వ్యక్తి అని, అలాంటి నాయకుడిని ప్రజలు ఇకపై నమ్మే పరిస్థితిలో లేరన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు వెంకట్రాముడు చౌదరి,పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఎర్రగుడి బిసి వెంకటస్వామి, రైతు సంఘం మండల అధ్యక్షులు రాతన మైరాముడు,బీసీ సెల్ మండల అధ్యక్షులు సంఘాల కృష్ణ,పార్టీ సీనియర్ నాయకులు తుగ్గలి కృష్ణ, యడవల్లి తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల రిజర్వేషన్లను 42 శాతంకు పెంచిన తరువాతే ఎన్నికలు జరపాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**
స్థానిక సంస్థలలో బి.సి రిజర్వేషన్లను 42 శాతంకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయాలని లేకపోతే పెద్ద యెత్తున ఆందోళన చేస్తామని ఊరు వాడ లో ఉద్యమం చేస్తామని రాజ్యసభ్యులు, జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. ఒక వేళ పెంచకపోతే గ్రామ స్థాయి నుంచి ఉద్యమాలకు సిద్ధంగా యుండాలని బి.సి ప్రజలకు పిలుపు నిచ్చారు. 42 శాతంకు పెంచిన తరువాతే ఎన్నికలు జరపాలని ఈ రోజు విద్యానగర్ బి.సి భవన్ లో 14 బి.సి సంఘాలు సమావేశమై ముఖ్యమంత్రికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.వాస్తవంగా దాదాపు 12 నెలల క్రితం జరగవలసిన ఎన్నికలు బీసీ రిజర్వేషన్ గురించి వాయిదా మీద వాయిదా పడుతూ జాప్యం జరుగుతుంది. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ల విషయం పూర్తిగా పరిష్కారం కాలేదు. ఇది పరిష్కారం కాకుండా పెంచకుండా ఎన్నికలకు ఎలా వెళ్ళడం న్యాయం కాదు. ప్రతి పక్ష పార్టీలు బి.సి రిజర్వేషన్ల విషయంలో తమ వైఖరి ప్రకటించాలని కోరారు.బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం అసెంబ్లీలో చట్టం చేశారు. కానీ దీని ప్రకారం ఇంతవరకు ప్రభుత్వ జిఓ జారీ కాలేదు. అసెంబ్లీ చట్టం చేసిన తర్వాత కేంద్రముకు పంపుతామని ప్రకటనలు వెలువడ్డాయి కానీ ఇంతవరకు దాని అతి-గతి తెలియడం లేదు. వాస్తవంగా రాజ్యాంగ ప్రకారం స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి యుంది. కానీ ముఖ్యమంత్రి కేంద్రంపై నెట్టి తప్పించుకోవడానికి చేస్తున్నారు.త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి సన్నాహాలు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తుంది 42 శాతం కు బిసి రిజర్వేషన్ల పెంచే విషయంలో ఇంతవరకు క్లారిటీ ప్రభుత్వం ఇవ్వడం లేదు. ఒక్కొక్కసారి ఒక రకమైన ప్రచారం చేస్తున్నారు. ఒకసారి 42 శాతం రిజర్వేషన్లు పెంచనున్నట్లు ప్రకటిస్తున్నారు. ఇంకోసారి పార్టీ పరంగా 42 శాతం టికెట్లు ఇస్తామని ప్రకటిస్తున్నారు. ఇలా వివాదాస్పదమైన ప్రకటనలు జారీ చేస్తున్నారు. పార్టీ పరంగా టికెట్లు వద్దు ఆ బిక్షం వద్దు హక్కు కావాలి. "హక్కు యుంటి అన్నీ పార్టీ టికెట్లు ఇస్తారు. పార్టీ పరంగా ఇస్తే అన్యాయం జరుగుతుంది. ఒక్కక్క పార్టీ ఒక చోట ఇస్తే అగ్ర కులాలకు డబ్బుతో బి.సి.లు పోటీ పడలేరు. ముక్తకంఠంతో బీసీలందరూ కోరేది ఒకటే 42 శాతం కు బీసీ రిజర్వేషన్లు పెంచుతూ జీవో జారీ చేయాలి. 42 శాతం రిజర్వేషన్లు పెంచడానికి ప్రభుత్వానికి ఎలాంటి అవరోధాలు లేవు.స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. 73-74వ రాజ్యాంగ సవరణ చేసినప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-%ణ%6 ప్రకారం స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగబద్ధమైన అధికారం ఇచ్చింది. దీని ప్రకారం అసెంబ్లీలో చట్టం చేశారు. దీని ప్రకారం జిఓ తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు. సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్ళినా బీసీల కేసు గెలిచే అవకాశం యుంది. ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి. అసెంబ్లీలో చట్టం చేశారు. అలాగే సుప్రీంకోర్టు %జుఔ% కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. ఇప్పుడు అన్ని కోణాలలో చూస్తే గెలిచే అవకాశం యుంది చట్టపరమైన, న్యాయపరమైన, రాజ్యాంగపరమైన అవరోదాలు లేవు. కావున సుప్రీం కోర్టులో కేసు గెలుస్తుంది. కావున తమరు జోక్యం చేసుకొని వెంటనే జిఓ తీసి ఎన్నికలు జరుపాలని విజ్ఞప్తి చేస్తున్నాం.ఒక వేళ ఎవరైనా కోర్టుకు వెళితే గట్టిగా వాదిస్తే కేసు గెలుస్తుంది. ఒక వేళ కేసు గెలవకపోతే పార్టీ బాధ్యత లోపాలు ప్రజలు కూడా చూసుకుంటారు.

ప్రజా ఉద్యమాల ద్వారా రాడో పేడో బి.సి సంఘాలు చూసుకుంటారు. జి.ఓ తీసి ఎన్నికలు జరపాలని డిమాండ్ చేస్తున్నాం...ఇక విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్ల పెంపుకు కచ్చితంగా రాజ్యాంగ సవరణ చేయవలసి ఉంటుంది. తమిళనాడు తరహాలో రాజ్యాంగ సవరణ చేసి కేంద్రానికి పంపి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చాలి. ఇందుకోసం తమరు కృషి చేయాలి. విద్యా, ఉద్యోగాలపై 50% సీలింగ్ సుప్రీం కోర్టు విదించింది. కావున తమరు అసెంబ్లీలో బిల్లు పెట్టి రాజ్యాంగ సవరణ కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి - రాజ్యసభ సభ్యుడు %ఽ% జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్యజాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, రాష్ట్ర బీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, రామ్మూర్తి గౌడ్, రామకోటి, జిల్లా నరేందర్ నిఖిల్ తదితరులు

## శ్రీవారి కల్తీ లడ్డు కేసులో టిటిడి మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సిట్ నోటీసులు



హైదరాబాద్ పెన్ పవర్: తిరుమల శ్రీవారికి ప్రీయమైన లడ్డు కల్తీ జరిగిన విషయం కలకలం సృష్టించింది. తాజాగా ఈ కేసులో కీలక పరిణామం చోటు చేకుంది. టిటిడి మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పిఎ అప్పన్నకు సిట్ నోటీసులు ఇచ్చింది. రెండు రోజులుగా ఆయన్ను అధికారులు విచారిస్తున్నారు. అప్పనతో పాటు మరో అరుగురు టిటిడి అధికారులను సిట్ విచారిస్తోంది. లడ్డూ తమారీ కల్తీ కేసులో ఇప్పటికే 15 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో టిటిడికి నెయ్యి సరఫరా చేసిన డెయిరీ యజమానులు, ఉద్యోగులు ఉన్నారు.

## కెసిఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ కవిత ధర్నా




హైదరాబాద్ పెన్ పవర్:

మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారని ఎంఎల్ సి కవిత ప్రశ్నించారు. ఇందిరాపార్క్ వద్ద తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కవిత ప్రసంగించారు. కెసిఆర్ కి నోటీసులు ఇచ్చారంటే మొత్తం తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్లేనని, తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడం కెసిఆర్ గారు చేసిన తప్పా? అని దుయ్యబట్టారు. తెలంగాణను అభివృద్ధిలో నెంబర్ వన్ గా నిలబెట్టడం తప్పా? అని అడిగారు. కాళేశ్వరం కమిషన్ కాదు అని అది కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్ అని కవిత విమర్శలు గుప్పించారు. హైదరాబాద్ లో ధర్నాను ఆపితే ప్రతి జిల్లాలోని గల్లీ గల్లీ తిరుగుతామని హెచ్చరించారు. కాళేశ్వరం అంటే 21 పంప్ హౌజులు, 15 రిజర్వాయుర్లు, 200 కిలో మీటర్ల, 1500 కిలో మీటర్ల పైపులకు కాలువలు ఉన్నాయని వివరించారు. కాళేశ్వరం ఎత్తిపోసిన మట్టితో 300 పిరమిడ్లు నిర్మించవచ్చన్నారు. కాళేశ్వరంలో ఉపయోగించిన స్టీలుతో వంద యాపిల్ టవర్లు నిర్మించవచ్చని కవిత తెలియజేశారు. ఈ ధర్నాలో ఎంఎల్‌సి కవిత, జాగృతి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు



హైదరాబాద్ పెన్ పవర్:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రెవెన్యూ చట్టమని, దీనిని గ్రామలలో రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు.బుధవారం జిల్లా లోని ఎండపల్లి,గొల్లపల్లి, వెల్గటూర్ మండలాల్లో తెలంగాణ భూ భారతి రెవెన్యూ సదస్సులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పరిశీలించారు.ఈసందర్భంగా ఎండపల్లి మండలంలోని గొడిశెలపేట్, వెల్గటూర్ మండలంలోని మొక్కరావుపేట్, గోల్లపెల్లి మండలంలోని దట్నూర్ గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు.

తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని భూ సమస్యలేని రాష్ట్రంగా తీర్చిదిద్దుటకై ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టం%-%2025 మరియు భూభారతి నియమావళి%-%2025 అమలుకు సంబంధించి జూన్ 3, 2025 నుండి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేయబడ్డాయిన్నారు.

భూ భారతి రెవెన్యూ సదస్సులు జగిత్యాల జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ లోని అన్నీ మండలాల రెవెన్యూ గ్రామాలలో జూన్ 3, 2025 నుండి జూన్ 20, 2025 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించబడుతున్నాయని తెలిపారు.ఈ సదస్సులలో అధికారులు గ్రామాల వారీగా సందర్శించి, రైతుల భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరిస్తారు. రైతులు తమ భూ సమస్యల దరఖాస్తులతో పాటు సంబంధిత పత్రాలను సమర్పించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.జగిత్యాల జిల్లాలో జూన్ 3 నుండి జూన్ 20 వరకు జరగబోయే రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ రెవెన్యూ గ్రామాల వారీగా రూపొందించాలని, మరియు అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, ఎండపల్లి, వెల్గటూర్, గోల్లపెల్లి తహసీల్దారులు ఎంపీడీవోలు, రెవెన్యూ సిబ్బంది, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల భద్రతే టీయూడబ్ల్యూజే(ఐజేయు) ధ్యేయం




హైదరాబాద్ పెన్ పవర్: జర్నలిస్టుల భద్రతే టీయూ డబ్ల్యూజే(ఐజేయు) ధ్యేయం అని జర్నలిస్టుల భద్రత కొరకే ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ఇన్సూరెన్స్ పాలసీలు చేస్తున్నామని ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ అన్నారు. ప్రతినెలా నాలుగవ తారీఖున జరిగే సాధారణ సమావేశం బుధవారం రోజున ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్ మహ్మద్ అజీమ్ లు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ సభ్యుల ప్రయోజనాల దృష్ట్యా సభ్యులందరికీ 15 లక్షల రూపాయల పోస్టల్ ఇన్సూరెన్స్ చేయించడం జరిగింది. ఇట్టి ఇన్సూరెన్స్ లోని ప్రయోజనాలు యాక్సిడెంటల్ డెత్ కి 15 లక్షలు, శాశ్వత వైకల్యం చెందిన వారికి 15 లక్షలు, పాక్షిక శాశ్వత వైకల్యం చెందిన వారికి 15 లక్షలు, అత్యవసర వైద్యానికి లక్ష రూపాయలు, విద్యా ప్రయోజనానికి లక్ష రూపాయలు, వివాహ ప్రయోజనానికి లక్ష రూపాయలు, అంత్యక్రియల ఖర్చుకు 5000 రూపాయలు, ఏదైనా ఎముకలు విరిగినప్పుడు 25 వేల రూపాయలు, కాలిన గాయాలకి 10000 రూపాయలు, పాలసీదారుడు కి హాస్పిటల్ లో రూమ్ కోసం రోజుకి ?1000 రూపాయలు చొప్పున 15 రోజుల వరకు ఇవ్వడం జరుగుతుంది. ఐసీయూలో ఉన్న పేషెంట్ కోసం రూమ్ కి 2000 రూపాయల చొప్పున 15 రోజుల వరకు ఇవ్వడం జరుగుతుంది. ఇలాంటి ఎన్నో ప్రయోజనాలు ఉన్న స్కీమ్ సభ్యులందరికీ చేయించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, సాజిద్ పాషా, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పానుగంటి మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, విజయసాగర్, సభ్యులు ఆదిల్ పాషా, ఏసవిని గణేష్ ఎండి అభిద్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల లో సిపిఐ మహాసభల ప్రచారం రథంతో నేతలు ప్రచారం

హైదరాబాద్ పెన్ పవర్:

:భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా మహాసభల సందర్భంగా బుధవారం పట్టణంలో సిపిఐ నేతలు ప్రచార రథంతో ప్రచారం చేశారు.. ఈ సందర్భంగా సిపిఐ నేతలు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఈనెల 13 న జిల్లా మహాసభలు జరుగుతున్న సందర్భంగా కోరుట్ల పట్టణంలో కరపత్రాలు పంపిణీ చేస్తూ రాలీ, బహిరంగ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు.. ఈ మహాసభలలో దేశంలో రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన కార్మికుల ఉద్యోగుల హక్కుల కోసం చర్చలు జరిపి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామ న్నారు. సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేపట్టుటకు నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ఈ మహాసభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరవుతున్నారని కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర మాజీ కమిటీ సభ్యులు చెన్న విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు, మునుగోరి హనుమంతు, వెన్న మహేష్, ఏ రాధ, ఎండి సమీర్ తదితరులు పాల్గొన్నారు